## మింట్‌లో గ్యాస్ మంటలు...తప్పిన ప్రమాదం



శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని నాగపడగల తయారి మింట్‌లో కార్మికుని అవగాహన లోపం వల్ల గ్యాస్ బయటకు వచ్చి ఓ కార్మికుడు గాడపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలకు ఉపయోగించే నాగపడగలను మింట్‌లో తయారు చేస్తారు. అయితే బుధవారం మదనమోహన్ అనే కార్మికుడు అవగాహన రాహిత్యంతో మూడు గ్యాస్ పాయింట్లను ఓపెన్ చేయటంతో గ్యాస్‌పైప్‌లో ప్రెజర్ ఎక్కువైంది. మంటలు బయటకు రావటంతో భయపడిన కార్మికుడు పక్కకు ఒరిగినట్లు సమాచారం దాంతో అప్పటికే కాగుతున్న వెండి రేకుకు కాలు తగలటంతో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న అక్కడే ఉన్న కార్మికులు గ్యాస్‌ను ఆఫ్ చేసారు. గాయపడిన మదనమోహన్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కంగుందిలో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని కంగుంది గ్రామంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ పర్యటించారు. సిఎం చంద్రబాబునాయుడు ఈనెల 31న కంగుంది గ్రామంలో 100 అడుగుల ఎత్తులో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆవిష్కరించడంతో పాటు టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు. ఈనేపథ్యంలో గ్రామంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పర్యటించి బౌల్డరింగ్ ప్రాంత ం, జాతీయ పతాక స్థలంతో పాటు భద్రత ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, సర్పంచ్ ధనశేఖర్, పార్టీ అధ్యక్షుడు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెప్పపై వేంకటేశ్వరస్వామి కటాక్షం



తిరుపతి, జనవరి 28 ప్రభాతవార్త

గోవిందరాజస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం కల్యాణవేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి తెప్పపై విహరించారు అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. పుష్కరిణిలో స్వామివారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా గురువారం ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. తెప్పోత్సవాల్లో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# శరవేగంగా శివం టు శివం రోడ్డు

### పూర్తి అయిన కైలాసగిరి సిమెంటురోడ్డు - ఎంఎల్ఏ లక్ష్యాలు ఘనం-అధికారుల స్పందన కరువు

*మహాశివరాత్రి సమీపిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున చేపట్టిన పనుల్లో వేగం పుంజుకుంది. చక చకా పనులు సాగుతున్నాయి. భారీ రోడ్డు పనులు పూర్తిచేయుటకు అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో శివరాత్రికి ముందు రూ.27కోట్లుతో చేపట్టిన పనులను పూర్తి చేయుటకు కాంట్రాక్టర్‌ను పరుగులు తీయిస్తున్నారు. స్వర్ణముఖి ప్రాజెక్టు వరకు తారు రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. అయితే ప్రాజెక్టు నుంచి స్వర్ణముఖి వంతెన వరకు పనులకు నదిలో నీరు అటంకంగా మారింది. అయితే కొండపక్కనే కచ్చా మట్టి రోడ్డు పనులు అయినా పూర్తి చేసి ట్రాఫిక్‌ను మళ్ళించుటకు కాంట్రాక్టర్‌ను పరుగులు తీయిస్తున్నారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి లక్ష్యాలను ఆచరించటానికి అధికారులు సహాకరించటం లేదు.*

శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త





శరవేగంగా జరుగుతున్న శివం టు శివం రోడ్డు - శివం టు శివం తారు రోడ్డు పనులు పూర్తి

పట్టణానికి సంబంధం లేకుండా ఆలయం నుంచి నెల్లూరు బైపాస్ రోడ్డు వరకు రోడ్డును రూ.27కోట్లతో ఏర్పాటు చేపట్టారు. గత ప్రభుత్వ హాయంలో మాటలకే పరిమితమైన శివం టు శివం రోడ్డు గల పాలకులు రూ.44కోట్లు చేస్తే దానిని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.27కోట్లకే కుదించారు. ఈ రోడ్డు పనులు స్వర్ణముఖి ప్రాజెక్టు వరకు సిమెంటు రోడ్డు తరువాత తారు రోడ్డు నిర్మాణాన్ని నిర్మించుటకు టెండర్లు పిలిచారు. అక్కడ నుంచి నెల్లూరు బైపాస్ రోడ్డు వరకు తారు రోడ్డు ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలిచారు. టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్ నవంబర్ నాటికి పూర్తి చేయుటకు ప్రయత్నించారు. అయితే అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎడతెరపి లేని వర్షాలతో పనులకు ఆటంకం కల్గింది. కానీ నెల్లూరు బైపాస్ నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు వరకు తారు రోడ్డుపనులను పూర్తి చేసారు. అయితే అక్కడ నుంచి నదిలో రిటైన్ వాల్ నిర్మించి కొండవైపు కాలువ నిర్మించాల్సి ఉంది. మొత్తం 9 మీటర్లు అంటే 27 అడుగుల రోడ్డును నిర్మించాల్సి ఉంది. ఇందులో ఫుట్ పాత్‌తో పాటు కొండ పక్కనే వర్షపు నీరు పారటానికి కాలువను నిర్మించాల్సి ఉంది. అయితే స్వర్ణముఖి వంతెన నుంచి ప్రాజెక్టు వరకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి హైదరాబాదులోని ట్యాంక్‌బండ్‌లా తీర్చ దిద్దాలన్న ఆలోచనలకు ఇరిగేషన్, దేవాదాయశాఖ అధికారులు సహకరించటం లేదు. మూడు ఇళ్ళను తొలగించాల్సి ఉంది, బాధితులకు టిడ్కో ఇళ్ళలో అవకాశం కల్పిస్తామన్నారు.

# కీచక రైల్వే కోడూరు ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలి

### మాజీ మంత్రి రోజా డిమాండ్

పుత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త :

జనసేన పార్టీకి చెందిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక మహిళకు చేసిన అన్యాయానికి నైతిక బాధ్యతగా డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోమ్ మంత్రి ఇద్దరూ తమ పదవులకు రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా, ఆ పార్టీ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ ఒక మహిళా ఉద్యోగిని పట్ల పాల్పడిన దురాగతాన్ని నిరసిస్తూ వైసిపి శ్రేణులతో కలిసి వీరు బుధవారం నగరి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రజా సమస్యలను వదిలిపెట్టి, ఒక మహిళను భయపెట్టి, బెదిరించి ఆమె జీవితాన్ని నాశనం చేశారని ఆరోపించారు. పవన్‌కల్యాణ్ మైకు పట్టుకు ంటే...ఆడవాళ్లలకు అన్యాయం జరిగితే సహించను, వాళ్ల చర్మం వలిచేస్తానని ఊగిపోతారని, తన పార్టీ ఎమ్మెల్యే అరాచకాన్ని చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తిరుపతిలో జనసేన నాయకుడు కిరణ్‌రాయల్ ఒక మహిళ విషయం తప్పు చేసినపుడు అతనిని శిక్షించి వుంటే ఈ సంఘటన జరిగి వుండేది కాదన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చే ప్యాకేజీలు, ఏర్పాటు చేసే విమానాలతో పవన్ కల్యాణ్ ఎంజాయ్ చేస్తూ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. జగనన్నను తిట్టడానికి రాష్ట్రానికి వస్తారని, ప్రజా సమస్యలు, బాధితులను పరామర్శకు ఏనాడు రాలేదన్నారు. రైల్వే కోడూరు సంఘటనపై తక్షణ చర్యలు చేపట్టకుండా త్రీ మెన్ కమిటీని నియమించామని ప్రకటించి పవన్‌కల్యాణ్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత రెండేళ్లలో వందలాది మంది మహిళలపై అరాచకాలు జరుగుతుంటే ఒక మహిళ హోమ్ మంత్రిగా వుండి చేసిందేమీ లేదని తెలిపారు. కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ తన పార్టీ నాయకులు కీచకుల్లా ప్రవర్తిస్తుంటే పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్నారు. అధికారం, లంచాల కోసం పవన్ రాజకీయాల్లోకి వచ్చారని, ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన ఏమీ లేదని విమర్శించారు. ఒక పక్క తన పార్టీ నాయకులు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నా పట్టించుకోకుండా మరో పక్క తన పార్టీలో వున్న మహిళలను వీర మహిళలని ప్రగల్భాలు చెబుతారని ఎద్దేవా చేశారు. తప్పు చేసిన ఎమ్మెల్యేను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి కూడా నిరసనలో పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రోజా, కరుణాకర్‌రెడ్డి

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

### - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, జనవరి 28 ప్రభాతవార్త



సూళ్లూరుపేట మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పిన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. బుధవారం మార్నింగ్ విత్ ఎమ్మె టల్యే కార్యక్రమంలో భాగంగా ఆమె సాయినగర్ ప్రాంతంలో ప్రజలను కలుస ుకుని వారి సమస్యలు తెలుసుకున్నారు. 18 నెలల కాలంలో సాధ్యమైనంత వరకు అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైనేజిలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రోడ్లు, డ్రైనేజిలు, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. దీంతో ఆమె వీటన్నింటినీ పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే పింఛన్లు, ఇతర వ్యక్తిగత సమస్యలపై ఎమ్మెల్యేకు పలువురు విన్నవించారు. కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపై నిలిచిపోయి ఉండటం చూసి ఆమె వీటిన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ చిన్నయ్యను కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సూళ్లూరుపేట, నాయుడుపేట జంట మున్సిపాలిటీల పరిధిలో రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, ఆలీభాయ్, జోగేశ్వరరావు, రాజశేఖర్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణతీర్థముక్కోటికి విస్తృత ఏర్పాట్లు

### -టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి



తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:

రామకృష్ణతీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు చక్కటి ఏర్పాట్లుచేయాలని టిటిడిఅదనపు ఈఓచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. అధిక బరువు, ఆస్తమా, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న యాత్రికులను, చిన్నపిల్లలను, అనుమతించబోమని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిప్యూటీ ఈఓలు భాస్కర్, సోమన్నారాయాణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, రవాణ జిఎం శేషారెడ్డి, విఎస్ఒ అల్లంసురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రోజు ముందుగానే పెన్షన్

చిత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త:

ఫిబ్రవరి నెలకు సంబంధించి సామాజిక భద్రత పెన్షన్ లబ్దిదారులకు ఒక రోజు ముందే పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం వస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు ముందే అంటే జనవరి 31వ తేదీ సామాజిక పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ మొత్తంను అందించడానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది.

## ప్రభుత్వ భూమి కబ్జా - పట్టించుకోని అధికారులు



వెంకటగిరి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని పారవోలు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1 లో ఉన్న 4 ఎకరాలు ఆడవీ పోరంబోకు భూమి కబ్జాకు గురైంది. అధికార పార్టీ నేత అండదండలుతో ఆక్రమణ దారులు రాత్రికి రాత్రే చదును చేసి దుక్కి దున్నారు. అక్రమణకు గురైన భూమి వెంకటగిరి పట్టణం నుండి పారవోలుకు వెళ్లే రోడ్డు మార్గంలో తారు రోడ్డుకు సమీపంలో ఉండడంతో లక్షలు విలువ పలుకుతుంది. ఇటీవల పారవోలు కు చెందిన యువకులు సంక్రాతి సంబరాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు చదును చేసినట్లు తెలుస్తుంది. రోడ్డుకు సమీపంలో ఖాళీగా కనిపించడంతో కన్నేసిన అధికార పార్టీ నేతలు గత రెండవ రోజులుగా రాత్రికి రాత్రే ట్రాక్టర్ లతో దుక్కిలు చేశారు. లక్షలు విలువ చేసే భూమి కళ్ళేదుటే అక్రమణకు గురైన అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూమి ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితులను రోడ్లపై నడిపించిన పోలీసులు

తిరుపతి,జనవరి 28ప్రభాతవార్త:



ఆధ్యాత్మికగ నగరం,యాత్రాస్థలం తిరుపతినగర ప్రశాంతతకు భంగం వాటిల్లేలా వ్యవహరించి, పరస్పరం దాడులు చేసుకుని హత్యాయత్నానికి పాల్పడిన నలుగురు నిందితులను తిరుపతి పోలీసులు రోడ్లపై నడిపించు కుంటూ తీసుకెళ్ళారు. ఈ కేసులో నిందితుల్ని అరెస్ట్ చేసిన తిరుపతి అలిపిరి పోలీసులు నగరంలోని రోడ్లపై నడిపించుకుం టూ కోర్టుకు తీసుకెళ్ళడం సంచలనంగా మారింది.

## నాటుబాంబు పేలి ఆవుకు తీవ్ర గాయాలు

చౌడేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త

నాటుబాంబు పేలి పాడావుకు తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధిత రైతు కథనం మేరకు...మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ బుటకపల్లికి చెందిన ఆర్.వెంకట్రమణకు పాడావులున్నాయి. వాటిని గ్రామానికి సమాపంలో గల అడవిలో గుంటిమడుగు వద్దకు మేతకోసం తరలించాడు. అక్కడ పశువు మేస్తుండగా వణ్యప్రాణుల వేట కోసం అమర్చిన నాటుబాంబును కొరికింది. దీంతో బాంబుపేలడంతో పాడావు ముఖం పూర్తిగా కాలి పోయిందని రైతు వాపోయాడు. ఇటీవల కాలంలో అడవిలో జంతువులను వేటాడేందుకు నాటుబాంబులు పెడుతున్నారనీ, వాటివల్ల పాడావులు బలవుతున్నాయిని వెంకట్రమణ తెలిపాడు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న తమకు నాటుబాంబుల వల్ల దెబ్బతింటాయని రైతులంటున్నారు. అధికారులు స్పందించి నిఘా ఏర్పాటు చేసి వేటగాళ్ళ నుంచి రక్షించాలని వారు కోరుతున్నారు.

## 8 అనుబంధ ఆలయాలకు కమిటీల నియామకం



అనుబంధ ఆలయాల చైర్మెన్లుగా నియామక పత్రాలను అందిస్తున్న ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని 12 అనుబంధ ఆలయాలకు గాను 8కి కమిటిలను నియమించినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం ఈ మేరకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చైర్మెన్స్‌గా నియమించిన చైర్మెన్లకు బుధవారం నియామక పత్రాలను అందించారు. కుమారస్వామి తిప్పపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయానికి చైర్మెన్‌గా నేమళ్ళూరు సుబ్రమణ్యం(బుజ్జి) ముత్యాలమ్మగుడివీధి చైర్మెన్‌గా సమీపంలో ఉంటున్న బూడిదవాకం రేణుకమ్మకు అవకాశం కల్పించారు. కాగా దుర్గమ్మతిప్ప, ప్రసన్నవరదరాజస్వామి ఆలయం చైర్మెన్‌గా పాల్వాయ్ హేమంత్ రాయల్, ధర్మరాజుల స్వామి ఆలయం, చక్రేశ్వరస్వామి ఆలయం,అర్థనారీశ్వరాలయం చైర్మెన్‌గా సునీతలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేసారు. కొత్తగా నియమించిన కమిటి సభ్యులు భక్తుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు, కాసరరం రమేష్, ఒవిళ్ళ మునిరాజా నాయుడు, షాకీర్ అలి,పేట బాలాజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా నిమమించబడిన చైర్మెన్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు.

### 4న శివరాత్రి సమీక్ష

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చేనెల 10 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు సంబందించి పిబ్రవరి 4న సమీక్షా సమావేశం ఉంటుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. ఈ సమీక్షకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి వంగలపూడి అనితలు హాజరౌతారన్నారు.

## మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయండి

### కమిషనర్ మౌర్య

తిరుపతి,జనవరి 28ప్రభాతవార్త:

తిరుపతి నగరంలోని అన్ని మురుగునీటి కాలువల్లో చెత్త చెదారం పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఆయా వార్డుల ఇంచార్జి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సిబ్బందిని ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చిన వినతుల పరిష్కారంలో భాగంగా 18 వ వార్డులోని మారుతినగర్,న్యూ మారుతి నగర్, అమరావతి నగర్ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి పరసారత్నం, అధికారులతో కమిషనర్ పర్యటించారు. ఏమ్మా మీ ఇంటికి చెత్త వాహనం వస్తోందా? మురుగునీటి కాలువలు శుభ్రం చేస్తున్నారా? దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగిస్తున్నారా అని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మురుగునీటి కాలువల్లో ప్రజలు చెత్త వేయరాదని తెలిపారు. కాలువల్లో చెత్త వేయడం వలన పేరుకు పోయి నీరు రోడ్లపైకి వచ్చి అపరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లోని మురుగు నీటి కాలువల్లో చెత్త చెదారం పెట్టుకుపోకుండా శుభ్రం చేయాలని తెలిపారు. రోడ్లపైన ఏర్పడిన గుంతలను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన సి.సి. రోడ్లు, డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. ప్రతి రోజు పాగింగ్ చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు మహేష్, మధు, శిల్ప, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గోరీ తోపుకు మహర్దశ



చెట్లు ముళ్ళ పొదలు తొలగింపు

**పలమనేరు, జనవరి 28, ప్రభాతవార్త:** పలమనేరు, టిఎస్ అగ్రహారం రోడ్డులోని గోరీ తోపుకు మహర్దశ ప్రాప్తించబోతోంది. మున్సిపల్ అధికారులు, పోలీసుల సమక్షంలో జెసిబిలతో చెట్లు ముళ్ళ పొదలు తొలగించి చదును చేయిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, దొంగలకు నిలయమైన ఈ గోరీ తోపు పెద్ద పార్కుగా గోరీ తోపు రూపు మారబోతోంది. బ్రిటిష్ వారి పాలనలో ఏర్పాటు చేసిన ఈ తోపులో అప్పటి బ్రిటిష్ పాలకులు మృతిచెందితే శవాలను ఖననం చేసేవారు. సుమారు 30 ఎకరాలు ఉన్న ఈ స్థలంలో ఇప్పటికీ బ్రిటిష్ పాలకుల సమాధులు, అంత్యక్రియలు నిర్వహించే పురాతన భవనాలు ఉన్నాయి. ఐతే కాలక్రమేణా భవనాలు శిథిలమైపోయి గోడలు మాత్రమే మిగిలి ఉన్నాయి. చెట్లు, ముళ్ళ పొదలు పెరిగిపోయి పాములకు నిలయమైంది. దీనికి తోడు తోపు ఆనుకునే ఉన్న టిఎస్ అగ్రహారం రహదారిలోకి పాములు ప్రవేశిస్తున్నాయి. వర్షాలు పడితే పాములు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. దొంగలు ఈ తోపులో తలదాచుకుంటూ పట్టణంలో చోరీలకు పాల్పడుతున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మున్సిపల్ అధికారులతో సంప్రతించి జెసిబిలతో గోరీ తోపును శుభ్రం చేసి చదును చేయిస్తున్నారు. చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి లైట్లు వెలిగించి ఉదయం సాయంత్రం వాకింగ్ వెళ్ళే వారికి అనుకూలంగా తీర్చి దిద్దబోతున్నారు.

## మహిళ ఆత్మహత్య



**కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త** స్థానిక హెచ్‌పి రోడ్డులో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుప్పం మండల ం కొత్తిండ్లుకు చెందిన అంబరీష్‌కు కర్ణాటకలోని కామసముద్రంకు చెందిన మోహన (33)తో గతంలో వివాహం జరిగిందన్నారు. ఈమెకు ఇద్దరు మగ పిల్లలు సంతానం కలిగారన్నారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో కుప్పంహెచ్‌పి రోడ్డులో పిల్లలతో కలసి నివాస ం ఉంటున్న మోహన బుధవారం పిల్లలు స్కూలుకు వెళ్లి ఉండగా ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**కాణిపాకం, జనవరి 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవు తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు బుధవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తవణంపల్లె మండలం ముత్తరపల్లెకు చెందిన గుర్రప్పనాయుడు అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన స్పెక్టర్ బాలాజినాయుడు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న నగరి ఎమ్మెల్యే



**కాణిపాకం, జనవరి 28 ప్రభాతవార్త:** నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌రెడ్డి బుధవారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, సూపరెం డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు బాలాజినాయుడు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చార్జీల వసూళ్ళలో పారదర్శకంగా ఉండండి.



**తిరుపతి రవాణ జనవరి 28 ప్రభాత వార్త.**

మోటార్ వాహన డీలర్లు రవాణా, రవానేతర వాహనాల సంబం ధిత డీలర్లతో స్థానిక రవాణా శాఖ అధికారి కార్యాల యంలో సమావేశం ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షి స్తున్న రియల్ టైం గవర్నెన్స్ ద్వారా రవాణా శాఖలో వాహదారుల సేవలపై సమీక్ష జరిపింది. తదను గుణంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వాహన కొనుగోలుదారుల నుండి ప్రభుత్వానికి చెల్లించవలసిన నిర్దేశిత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంసమీక్షి స్తున్న ఆర్ టి జి ఎస్ ద్వారా వెల్లడి అవుతోందని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్‌వాహన డీలర్ల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో హెచ్చరించారు. వాహన కొనుగోలుదారులతో సరైన ప్రవర్తన నియమావళి తో మెలగాలని తెలియ జేశారు. ప్రతి ఒక్క డీలర్ కూడా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించవలసిన రిజిస్ట్రేషన్ చార్జీల పట్టిక ప్రదర్శించవలసి ఉంటుందని తెలియజేశారు. మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, స్వర్ణ లత , పరిపాలన అధికారులు విజయ్ కుమార్, విజయ ప్రశాంతి పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మాజీమంత్రి పెద్దిరెడ్డి



**తిరుమల, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:**
మాజీమంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబంతో వచ్చిన ఆయన తిరుమలేశుని దర్శించుకుని కానుకలు సమర్పిం

## పుల్లంపేటలో పారిశుద్ధ్య కార్యక్రమం



**పుల్లంపేట, జనవరి 28 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పుల్లంపేటలో బుధవారం స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసలు రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లంపేటలోని శివపార్వతి నగర్ ఆర్ఎస్ రోడ్డు నాగలపూరి గట్టు మెయిన్ బజార్ శివాలయం వీధి పోలీస్ పెట్రోల్ బంక్ దగ్గర చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా తొలగించి బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా పరిశుభ్రపరచి ఇకనుంచి ప్రజలు చెత్తను బయట పడేయరాదని ప్రతిరోజు పుల్లంపేట గ్రామంలో ఆటో రిక్షాల ద్వారా చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తామన్నారు. అలా కాకుండా ప్రజలు ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తే ప్రభుత్వం ద్వారా తగు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# రైల్వే కోడూరు డివిజన్

## రహదారి భద్రత ప్రచారంపై అవగాహన : ఎంవిఐ




**రైల్వేకోడూరు, జనవరి 28 ప్రభాతవార్త** రహదారి భద్రత ప్రచారం అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవిఐ వినోద్ మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా పాటించవలసిన భద్రత నియమాలు, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, వేద నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు విలువైన సూచనలను ఆయన అందజేశారు. ఇదేవిధంగా ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ యువత రహదారి భద్రతపై బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులలో చైతన్యాన్ని పెంపొందించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహనను మరింత పెంచిందని పెంచలయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



**పెనగలూరు, జనవరి 28 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో అంగన్వాడి కార్యకర్తలు తమ పరిధిలోని కేంద్రాలలో రికార్డులు నిర్వహణను సక్రమంగా చూసుకోవాలని ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్టు నిర్మల జ్యోతి అన్నారు. బుధవారం కంబాలకుంట బీసీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో పెనక లూరు సెక్టార్ కార్యకర్తలకు రికార్డు నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి నెల నుండి కొత్త టెక్నాలజీతో అమలవుతున్న విధానాన్ని కార్యకర్తలు అవగాహన చేసుకోవలసి ఉంటుందన్నారు. అలాగే సెంటర్ల నిర్వహణ పిల్లలు హాజరు కూడా ఖచ్చితమైన సమాచారంతో ఉండాలన్నారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ విజయ కుమారి ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి రూ.2 లక్షలు జరిమానా

**చిత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిధిలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 20 మంది ద్విచక్ర వాహనదారులకు రూ.2 లక్షల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ 20 మంది వాహనదారులు పోలీసులకు పట్టుబడ్డారన్నారు. వీరిని బుధవారం ఫస్ట్ స్పెషల్ జ్యుడిషియల్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి కె.పరిమిళదేవి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిండం జరిగిందన్నారు.

## పాడిపరిశ్రమ అభివృద్ధికి సిఎం చంద్రబాబు చొరవ

– పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు



**కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి సిఎం చంద్రబా బునాయుడు చొరవ చూపుతున్నారని పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మంకలదొడ్డి పంచాయతీ శెట్టిగానికుంట గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కుప్పంలో పది లక్షల లీటర్ల పాల ఉత్పత్తికి సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. అందులోభాగంగానే కుప ్పం ప్రాంతంలో పాడి ఆవులకు ఉచితంగా లింగనిర్ధారిత వీర్యాన్ని ఇవ్వడంతో పాటు పేయదూడలే జన్మించేలా చొరవ చూపుతున్నారన్నారు. ఈ ప్రాజెక్టులో ఇదివరకే 27వేల డోసులు పాడి ఆవులకు ఇచ్చినట్లు తెలిపారు. మున్ముందు కూడా రైతులకుమరిన్ని పథకాల్లో లబ్ది కలిగించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా పశువైద్యులు పశువులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌కన్నన్, నేతలు వెంకటరమణబాబు, వేణుగోపాల్, ప్రమోద్, కదిరప్ప, పశువైద్యులుపాల్గొన్నారు.

## శెట్టిపల్లి గ్రామంను పరిశీలించిన జిల్లా కలెక్టర్



***కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త*** జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం గుడుపల్లె మండలం శెట్టిపల్లి గ్రామాన్ని పరిశీలించారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా శెట్టిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు అందించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్ ముందస్తుగా గ్రామాన్ని పరిశీలించారు. గ్రామంలో రోడ్లు, మౌలిక వసతులు పరిశీలించారు. పికెఎంఉడాఛైర్మన్‌డా॥బిఆర్‌సురేష్‌బాబు, సర్పంచ్ ఎల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ డా॥ కంచర్లచే ఏర్పాట్ల పరిశీలన



**శాంతిపురం, జనవరి 28 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు పర్యటన ఖరారైన నేపథ్యంలో స్థానిక తులసినాయనపల్లి వద్ద గల మోడల్ స్కూల్ సమీపంలో సిఎం పర్యటన ఏర్పాట్లను బుధవారం ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. బహిరంగసభ వేదిక, వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాటుపై చర్చించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఆవుల మల్లేశ్వరస్వామి జాతర



**శాంతిపురం, జనవరి 28 ప్రభాతవార్త** మండలంలోని శివపురం, బీరనకుప్పం గ్రామాల ప్రజలు శ్రీ ఆవుల మల్లేశ్వరస్వామి జాతరను ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ఈ జాతర కొనసాగింది. మహిళలు పెద్ద ఎత్తున స్వామివారికి విశేష పూజలు చేపట్టారు. స్వామివారి ఆలయంలో దీపారాధనకార్యక్రమం చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి



**శాంతిపురం, జనవరి 28 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో ఐటిడిపి విభాగం తీసుకెళ్లాలని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఐటిడిపి విభాగం సమావేశం జరగ్గా 23పంచాయతీల నూతన కార్యవర్గం హాజరైంది. అనంతరం పార్టీ విధి విధానాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సి న చర్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో నేతలు రాజేం ద్ర ప్రసాద్, జనార్ధనరెడ్డి, చంద్రశేఖర్, మంజునాథగౌడు, కనీసవేతనాల బోర్డు సభ్యుడు శరవణ, కార్పొరేషన్ డైరెక్టర్ వినోద్‌కుమార్, ఐటిడిపి నేతలు రామూర్తి, బాలాజీ, శివ, మంజునాథ్, సాగర్ పాల్గొన్నారు.

## గ్రూప్2 పరీక్షల్లో విశేష ప్రతిభ



**రామకుప్పం, జనవరి 28 ప్రభాతవార్త** గ్రూప్2 పరీక్షా ఫలితాల్లో మండలానికి చెందిన ఇద్దరు విశేష ప్రతిభ చూపారు. ఆనిగానూరు జడ్పీహైస్కూల్లో ఉపాధ్యాయుడుగా ఉన్న రమణయ్య గ్రూప్2లో ఎంపిక య్యారు. అలాగేహేమశ్రీమూడేఎఎస్వోగాఎంపికైంది. వీరినిఎంపిపిసులోచనగుర్రప్ప, వైస్‌ఎంపిపివెంకటరామగౌడు, నేతలు రామూర్తి, జయశంకర్, బీరప్ప, మహేంద్రనాయుడు, సుభాష్, శ్రీరాములు అభినందించారు.

## బిజెపి మండల కార్యవర్గం ఎన్నిక



**రామకుప్పం, జనవరి 28 ప్రభాతవార్త** మండల బిజెపి ప్రధాన కార్యదర్శులుగా బి.నాగరాజు, నరేంద్ర కుమార్ ఎన్నికయ్యారు. బుధవారం బిజెపి నేతల సమావేశం బిజెపి మండల అధ్యక్షురాలు రాణి జనార్ధనరెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు జగదీష్‌నాయుడు ఆదేశాలతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదరు ్శలు రవి, రఘునాథరావు, మహేష్, పద్మనాభం, మురళి, ప్రశాంత్, ఉపాధ ్య క్షులుగా తులసినాథ్, శంకర్ నారాయణ, భాస్కర్, రఘునాథ్, ఆదెమ్మ, శశికళ, కోశాధికారిగా మంజునా థరెడ్డిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్, మురళి, కేశవ బిజెపిలో చేరారు. కార్యక్రమంలో నేతలు ఆంజనేయప్ప, లోకేష్‌రెడ్డి, కమలనాథ్‌రెడ్డి, అప్పస్వామి, కార్తీక్ ఆచారి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకుల సంఘ అధ్యక్షుడిగా మంజునాథ్

**వి.కోట, జనవరి 28 ప్రభాతవార్త** మండల ఎరుకుల సంఘ నూతన అధ్యక్షుడిగా మంజునాథ్ అలియాస్ బాలప్ప ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎపి ఎరుకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంభ రాంబాబు ఆదేశాలమేరకు కుప్పం మున్సిపల్ కౌన్సిలర్ జగన్ సహకారంతో మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు వాహన కృష్ణ అధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో ఎరుకుల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకు కూటమి నేతల సహకారంతో కృషిచేస్తామన్నారు. అనంతరం కార్యవర్గాన్ని సత్కరించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**పెనగలూరు, జనవరి 28 ప్రభాతవార్త**



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం మండలంలోని తిరుమలరాజుపేట మరియు నర్సింగరాజపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఇక్కడ ముఖ్యంగా రైతులు వరి , జొన్న, మొక్కజొన్న మరియు నువ్వులు పంటలు సాగుచేస్తున్నారు. అలాగే రైతులు పంటలకు యూరియా ఎక్కువగా వాడినట్లయితే పురుగులు తెగుళ్ల బెడద ఎక్కువగా వుంటుందన్నారు. అలాగే భూమి కూడా సారవంతం కోల్పోయి నిస్సారం అవుతుందని తెలిపారు. అలాగే యూరియా గురించి రైతులు అడగగా ప్రైవేటు డీలర్లకు ఆయా డిస్ట్రిబ్యూటర్ల నుండి యూరియా ఇవ్వకపోవడం వలన గత ఖరీఫ్ సీజన్ 2025 మరియు ఈ రబీ సీజన్ లో ఇప్పటి వరకు ఒక బస్తా కూడా రైతులకు అమ్మకాలు జరపలేదు. అందువలన రైతులు పూర్తిగా రైతు సేవా కేంద్రాల మీదనే అదరాడటం వల్ల రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా నిల్వలు ఉంచడం జరిగిందన్నారు. రైతుసేవ కేంద్రాల పరిధిలో నిల్వలు ఉండేలా చూస్తున్నానని మండల ఎవో తెలిపారు.. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## రాఘవరాజుపురంలో పొలం పిలుస్తుంది: ఏవో సందీప్

**రైల్వేకోడూరు, జనవరి 28 ప్రభాతవార్త**



మండలంలోని రాఘవరాజుపురం గ్రామంలో రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చేస్తున్నటువంటి సూర్య మండలం వాటి ఉపయోగాలు, ఎరువులు పురుగుమందుల వాడకంపై రైతులతో చర్చించామని రైల్వేకోడూరు వ్యవసాయ అధికారి సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మణి ఆధ్వర్యంలో రైతులతో చర్చించినట్లు తెలిపారు. అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందుల వాడకం పై రైతులతో చర్చించినట్లు తెలిపారు. అధిక మోతాదులో ఎరువులు వాడకం వలన కలుగు అనర్థాల గురించి తెలిపారు. అదేవిధంగా ప్రకృతి సంబంధమైన ఆకుకూరలు, కూరగాయలకు మంచి డిమాండ్ మార్కెట్‌లో కలవని సహజ సిద్ధమైన పద్ధతులను పాటిస్తూ మంచి దిగుబడులను పొందవచ్చని సందీప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ సుధీర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

– ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ – రాయితీతో టార్పాలిన్లు పంపిణీ !!



**కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త** రైతులకు అండగా సిఎం చంద్రబాబునాయుడునేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥కంచర్ల శ్రీకా ంత్ పేర్కొన్నారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గుడుపల్లెలోరైతులకు ప్రభుత్వం తరపున రాయితీతో టార్పాలిన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన రీతిలోనే రైతులకు యాభై శాతం రాయితీతో 6473 టార్పాలిన్లను కుప్పం నియోజకవర్గంలో అందిస్తున్నట్లుచెప్పారు. రాయితీపోగా రైతులు రూ1205లు చెల్లిస్తే చాలన్నారు. ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు కుప్పం రైతుల కోసం కృష్ణాజలాలతో చెరువులునింపుతున్నారన్నారు. కుప్పంలో కరువు ఛాయలు తొలగించడంతో పాటు పచ్చటి పంటలు పండేలా చొరవ తీసుకున్నారన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం నింపిన ఘనత సిఎంకేదక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎంరాజు, కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయాధికారి మురళి, టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, కార్పోరేషన్ డైరెక్టర్లు బాబు, హేమాంబర గౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేటప్పనాయుడు, రెస్కోడైరెక్టర్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఆరోగ్యం ముఖ్యం : ఆర్టీవో సుప్రియ



**పుంగనూరు రూరల్ 28 ప్రభాతవార్త** ఆటోలతో పాటు వివిధ వాహనాల డ్రైవర్లు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని రవాణా శాఖాధికారిణి సుప్రియ అన్నారు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం పుంగనూరు పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా ఆవరణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డ్రైవర్ల ఆరోగ్యం రోడ్డు భద్రతకు కీలకమన్నారు. ముఖ్యంగా కంటి సమస్యలు ఉన్న డ్రైవర్ల వల్ల ప్రమాదాల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అందుకే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ శిబిరంలో బస్సులు, గూడ్స్ క్యారేజ్ వాహనాలు, మ్యాక్సీ క్యాబ్స్, మోటార్‌క్యాబ్స్, ఆటోరిక్షాలడ్రైవర్లకుఉచితంగావైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు.

## మేలుపట్లలో ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు



**పుంగనూరు రూరల్, జనవరి 28 ప్రభాతవార్త** పట్టణంలోని మేలుపట్ల ప్రాంతంలో గంగమ్మ జాతర వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు మంగళవారం రాత్రి నుంచి బుధవారం వేకువజాము వరకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ దేవతలకు సామూహికంగా దీపాలను సమర్పించారు. ముందుగా ప్రతి ఇంట్లో అమ్మవారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాల నడుమ దీపాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు అర్పించారు. సిఐ సుబ్బరాయుడు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున జాతర వేడుకల్లో పాల్గొన్నారు.

## మెప్మా మహిళల మానవత్వం

తోటి మహిళకు ఆర్థిక సాయం

**పలమనేరు, జనవరి 28, ప్రభాతవార్త:** పలమనేరు మెప్మా సంఘం మహిళలు మానవత్వం చాటుకున్నారు. తోటి సంఘం మహిళ కుమార్తెకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకున్నారు. పలమనేరు కొత్తపేటకు చెందిన మెప్మాలో సభ్యురాలుగా పనిచేసే రహనాబేగం కుమార్తె (7) కు తరచూ ఫిట్స్ వచ్చేంది. వివిధ అసుపత్రులకు వెళ్ళినా ఫలితంలేక పోయింది. తిరుపతిలో ఓ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్ళగా రూ.10లక్షల ఖర్చుఅవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న తోటి సంఘం మహిళలు తమవంతు సహకారంగా రూ.1 లక్ష అందజేశారు. మిగిలిన మొత్తం కోసం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని సంప్రతించగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు విడుదల చేయించారు. దీంతో రహనాబేగం కుమార్తెను వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించారు. భగవంతుని దయ వల్ల చిన్నారి వెంటనే కోలుకోవాలని, ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి టిడిపి అభిమానులు బ్రహ్మరథం



**బైరెడ్డిపల్లి, జనవరి 28 ప్రభాతవార్త** పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి అభిమానులు బ్రహ్మరథం పడు తున్నారు. సంక్రాంతి పండుగనుబైరెడ్డిపల్లి మండ లానికి విచ్చేసినటువంటి ఆయనకు ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ శాలువా కప్పి, పూలమాలవేసి అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆయన కటౌట్లు, బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలోనే బైరెడ్డిపల్లి మండల సమీప గ్రామమైన కర్ణాటక రాష్ట్ర శనిగపల్లి గ్రామానికి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వెళుతున్న ఆయనకు, తీర్థం పంచాయతీ కేంద్రంలో టిడిపి కార్యకర్తలు నాయకులు మార్గం మధ్యంలో వాహనాలను ఆపి దుశ్యాలువతో సత్కరించారు.

## భూసర్వేలో నిబంధనలు పాటించాలి

**చౌడేపల్లి, జనవరి 28 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేలో నిబంధనలు పాటించాలని తహశీల్దార్ భూపతి పార్వతి అన్నారు. స్థానిక పరిపాలనా భవనంలోని తహశీల్దార్ ఛాంబర్‌లో మండలస్థాయి వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం జరిగింది. ఆర్ఓఆర్, రీసర్వే. పాసు పుస్తకాల మ్యుటేషన్లను సరైన రికార్డుల ఆధారితంగానే నిర్వహించాలన్నారు. అవకతవకలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీసర్వేలకు వెళ్ళినప్పుడు రైతుల రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పంచాయతీల వారీగా సమీక్షించారు. మండలంలోని వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలం

**చిత్తూరుహెల్త్, జనవరి 28 ప్రభాతవార్త:**



సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలంగా వుంటుందని చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే లలితకుమారిలు అన్నారు. చిత్తూరు నగర శివారులో యాదమరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్‌పోస్టుకు సమీపంలో కత్తి నరసింహారెడ్డి రైస్ అండ్ ఫీడ్ మార్ట్‌ను బుధవారం వారు ప్రారంభించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగించే ఆహార ఉత్పత్తులతో ప్రజలు దీర్ఘకాలిక రోగాలకు గురవుతున్నారన్నారు. వీటిని అధికమించడానికి సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించాలన్నారు. బంగారుపాళ్యం, యాదమరి, చిత్తూరు, గుడిపాల మండల రైతులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఈ చెక్‌పోస్టు సమీపంలో బియ్యం, క్యాటిల్ ఫీడ్ మార్ట్, సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయల విక్రయశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షుడు చొక్కా సురేష్ బాబు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పరిశ్రమల స్థాపనతో పేదరికం దూరం

పుత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త :




చిన్న కుటీల పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరిగి తద్వారా నిరుద్యోగం, పేదరికం తగ్గుముఖం పడతాయని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. కాలేజీలో బుధవారం ఎంట్రిప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పరిశ్రమలు, వ్యాపారాల సృష్టి వల్ల జాతీయ ఆదాయం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. యువత ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. శిక్షణలో ఆసక్తి, ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అమరావతిలో టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ప్రత్యేక శిక్షణ పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, కన్వీనర్ డాక్టర్ జి.తిరుమలయ్య, అధ్యాపకులు డాక్టర్ జి.గంగయ్య, డాక్టర్ పి.వెంకటేశన్, డాక్టర్ సి.వెంకటకృష్ణయ్య, డాక్టర్ వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం

తొట్టంబేడు, జనవరి 28 ప్రభాతవార్త:

గోపాల్ కృష్ణారెడ్డి బృందావన టైలర్స్ కాలనీ లో 15 సంవత్సరాలుగా ఇల్లులపై మిద్దెలపై 33కె ఎలక్ట్రిషన్ మెయిన్ లైన్ ఉన్నందున అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజలుచాలా ఇబ్బందులు పడుతున్నారు మిద్ది మీదకి పిల్లలు, వృద్ధులు ఎక్కిన కరెంటు లైన్ తగలుతాదని బిక్కుబిక్కుమంటూ భయపడుతూ నివసిస్తున్న కాలనీవాసులు ఈ సమస్యను స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే 33 కె లైన్ సంబంధిత కరెంటు డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి 33 కె లైన్ ని ప్రజలకు ఇబ్బంది లేకుండా మెయిన్ లైన్‌ని మార్చాలని సూచించారు. అధికారులు వెంటనే 33 కె లైన్ మార్చగా కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను దుశ్యాలతో సత్కరించి కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు విజయకుమార్, పి.ప్రతాప్ రెడ్డి, రమేష్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య, గోపాల్ రాయల్, మునీంద్ర, నరేష్, రవి మేస్త్రి, వెంకట్, పన్నీరు ఆచారి, మునీంద్ర యాదవ్, శీను, విజయ్ నాయుడు, వి ముని చంద్ర, నాగరాజ్ యాదవ్, కార్తీక్, సుధాకర్, సెల్వ గణేష్, శ్రీలత, దివ్య, మాధవితదితరులు ఉన్నారు.

## విద్యాప్రగతికి దాతల చేయూత

వరదయ్యపాలెం, జనవరి 28, ప్రభాతవార్త



తన బడి కోసం సొంతంగా ఒక లక్ష వితరణ అందించిన ఉపాధ్యాయుడు ఆనంద్ సామాజిక సేవా దృక్పథంపై గ్రామస్తులు అభినందనలు తెలిపారు. వరదయ్యపాలెం మండలంలోని పాండూరు పంచాయతీ వెంగారెడ్డి కండ్రిగ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్డి లేక అవస్తలు పడుతున్న పిల్లల సౌకర్యార్థం దాతల సహకారంతో 2లక్షల నిధులతో అధునాతన వసతులతో కార్పొరేట్ తరహాలో మరుగుదొడ్డి వసతి ఏర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాతలు లోకా ఫౌండేషన్, (ఆర్ఆర్ రెసిడెన్సీ) గిరిధర్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ దయాకర్ రెడ్డి, అల్లు పార్థసారథి ఆర్థిక సాయంతో అత్యధికంగా ఆర్థిక సాయం అందించిన అదే పాఠశాల పని చేసే ఉపాధ్యాయుడు ఆనంద్ కృషితో, స్థానిక యువత భాగస్వామ్యంతో నిర్మించిన మరుగుదొడ్డినీ లాంఛనంగా ప్రారంభించారు. తాను పని చేసే పాఠశాలకు మరుగుదొడ్డి వసతి కోసం తనవంతుగా రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యాయుడు ఆనంద్ సామాజిక సేవా దృక్పథంను గ్రామస్తులు, ఎంఈవో 2 గున్నయ్య అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, పరంధాంరెడ్డి, ఉపాధ్యాయుడు శివ, ఎస్ఎంసీ చైర్మెన్ రంజిత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి దశల వారీగా ఉద్యమం

– చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వరదయ్యపాలెం, జనవరి 28, ప్రభాతవార్త



వరదయ్యపాలెం మండలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశల వారీగా ఉద్యమం చేస్తున్నట్లు ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వెంపళ్ల చిన్నయ్య తెలిపారు. బుధవారం గోవర్ధన పురం ఉన్నత పాఠశాల నందు ఉద్యమ కార్యాచరణ కరపత్రాలును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, సకాలం డిఏలు మంజూరు చేస్తామన్న హామీలును కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ మంజూరు చేయాలని, నాలుగు విడతల డిఏ లను విడుదల, సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు వంటి సమస్యలును ఇప్పటికైనా పరిష్కరించాలని దశల వారీగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించామని తెలియజేశారు. ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ ఈ నెల 30న మండల కేంద్రాల్లో తహసీల్దార్లుకు వినతిపత్రాన్ని అందించడం, ఫిబ్రవరి 10న అన్ని జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా, 25న ఛలో విజయవాడ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం రండి

వరదయ్యపాలెం, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టన్ని రక్షించుకోవడానికి ఫిబ్రవరి నెల రెండో తేదీ సోమవారం వరదయ్యపాలెం ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నాకు ఉపాధి కూలీలందరూ రావాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ సమితి కార్యదర్శి ఆంభాకం చిన్ని రాజ్ ఆధ్వర్యంలో కలతూరు, మావిలంపాడు, అంబురు తదితర గ్రామ పంచాయతీలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు వంద రోజులు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి పాత చట్టంలో ఉన్న పని పద్ధతులు మార్చి ఈ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలు ను గొంతు కోయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ ఉందని, కొత్త చట్టాన్ని వెనక్కి తీసుకుని పాత చట్టాన్ని పరిపూర్ణంగా అమలు చేయాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కోశాధికారి ధనుంజయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రత అవగాహన సదస్సు



**తిరుపతి రవాణ జనవరి 28 ప్రభాత వార్త.** ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాలలో యంగ్ ఇండియా సంస్థ తరపున అమర్ రాజా హాస్పిటల్ వారి సౌజన్యంతో రహదారి భద్రత అవగాహన సదస్సు మరియు అత్యవసర వైద్య సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుగా సాంకేతిక యుగ వారసులైన వారు వాహనాన్ని నడిపేటప్పుడు మోటార్ వాహన నియమ నిబంధనలు పాటించాలని,ముఖ్యంగా యువత అధిక వేగానికి ఆకర్షితులు కాకూడదని, తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలనివమ్ము చేయరాదని ఎటువంటి పరిస్థితుల్లో రహదారి ప్రమాదాల గురి కాకూడదని అన్నారు.మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాన్ని నడిపేటప్పుడు బ్రేకింగ్ సమయంలో రియాక్షన్ సమయం గురించి వివరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ హెల్మెట్ భారం కాదని, వారి జీవితాలకు భరోసా అని తెలియజేశారు. రోడ్ సేఫ్టీ , బేసిక్ లైఫ్ సేవింగ్ స్కిల్స్ యువతకు అత్యంత అవసరం అని అమర్ రాజా హాస్పిటల్ ఎమర్జెన్సీ వైద్యుడు అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా ప్రతినిధులు ప్రణీత్, హోషిమ, హర్షద్,వైష్ణవి మరియు రహదారి భద్రతా వైద్యురాలు పూజ వాని ఉపాధ్యాయ పాల్గొన్నారు.

## నారాను కలసిన రంగినేని

శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:




మంగళగిరిలో జరిగిన తెలుగుదేశం కీలక నాయకత్వ శిక్షణా తరగతులకు హాజరైన తిరుపతి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు మంత్రి నారాలోకేష్‌ను కలసి మర్యాదపూర్వకంగా కలసినారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని తీర్ధ ప్రసాదాలను అందించారు. రాబోయే రోజుల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలని సూచించి నట్లు తెలిసింది.

## బార్ లైసెన్సుకు రీనోటిఫికేషన్ జారీ

శ్రీకాళహస్తి జనవరి 28 ప్రభాతవార్త:

జిల్లా పరిధిలో శ్రీకాళహస్తిలో మిగిలిన ఒక బారుకు సంబంధించి రీనోటిఫికేషన్ జారీ చేశారు. అందులోభాగంగా వచ్చే నెల 5 నుంచి 31 ఆగస్టు 2028 వరకు బార్‌లైసెన్సు జారీ చేస్తున్నట్లు శ్రీకాళహస్తిప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లావణ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మరన్ని వివరాలకు తిరుపతిలోని ఎక్సైజ్‌స్టేషన్, అబ్కారీ అధజకారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## నివాళులు



తొట్టంబేడు జనవరి 28 ప్రభాతవార్త :

మండలంలోని కొనతనేరి పంచాయతీలో గుర్రప్ప నాయుడు కండ్రిగలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్పాళ్ళ కుప్పయ్య స్వర్గస్తులైనారు. వారి భౌతికాయానికి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు రావిళ్ళ ముని రాజా నాయుడు, విజయ కుమార్ నాయుడు, వాడపల్లి జయచంద్ర నాయుడు, యూనిట్ ఇన్చార్జి లెక్కల మురళి నాయుడు, మల్లారం శంకర్ నాయుడు, సుశేకర్ నాయుడు, భూతి ఇంచార్జ్ భాస్కరయ్య, పవన్ కుమార్ ,చందు, ఖాదర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూలీల ధర్నాను జయప్రదం చేయండి



**తొట్టంబేడు జనవరి 28 ప్రభాతవార్త :** తొట్టంబేడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తొట్టంబేడు పంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే.తులసి రాజన్, జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ లు కరపత్రాలు పంపిణీ చేసి ఉపాధి కూలీల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, వ్యవసాయ కార్మికుల సంఘం నాయకులు ఎం.నరసింహారావుఉపాధిహామీఫీల్డ్అసిస్టెంట్ కన్నయ్య కూలీలు పార్వతి, సుహాసిని,పద్మావతి,ధనలక్ష్మి,చెన్నయ్య,రాగవులుకృష్ణమూర్తి, శాంతి, బుజ్జమ్మ మునెమ్మ పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ఏర్పేడు, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సర్వేయర్లు తమ సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టారు. ఈనెల 19 నుంచి గ్రామ సర్వేయర్లు సమ్మెలో ఉన్నారు. ప్రభుత్వం తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ ఛానల్ ఉత్తర్వులు, ఇతర ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 19వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త సహాయ నిరాకరణ ఉద్యమాన్ని విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రకటించింది. తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన వారిలో విలేజ్ సర్వేయర్ లుపృథ్వి,సాగర్ , అయూబ్ ,వంశీ కృష్ణ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్య



**తిరుపతి, జనవరి 28 ప్రభాతవార్త** తిరుపతి సమీపంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న వెదురుకుప్పం పాతగుంటకు చెందిన తులసిరెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అదుకున్న విద్యార్థి తల్లిదండ్రులు హుటాహుటీన కళాశాలకు చేరుకుని రోడ్డుపై బయిటాయించి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్ది సేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.

## ఒకేషన్ ప్రాక్టికల్స్‌కు 72మంది గైర్హాజరు.

తిరుపతి విద్య,జనవరి 28 ప్రభాత వార్త

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు గత రెండు రోజులుగా జరుగుతన్న ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాతంగా జరగుతున్నాయి. బుధవారం రెండవ రోజు జరిగిన పరీక్షలకు 72మంది గైర్హాజరైనట్లు ఆర్ఎఐ జి రాజశేఖరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 9 కేంద్రాలల్లో జరిగిన ఫస్టియర్ ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్స్ పరీక్షలకు 409 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 362మంది హాజరయ్యారని, అలాగే ఇంటర్ సెంకడ్ ఇయర్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 348మందికి గాను 323 మంది హాజరయ్యారని తెలియజేశారు.

## ఎస్. వి యూనివర్సిటీ జె.ఎ.సి నూతన కమిటీ ఎన్నిక.

తిరుపతి విద్య,జనవరి 28 ప్రభాత వార్త



ఎస్. వి యూనివర్సిటీ లో జరిగిన ఎపి స్టూడెంట్స్ జెఎసి నూతన కమిటీ ని గార్లపాటి శ్రీధర్ ప్రకటించడం జరిగింది. యూనివర్సిటీ అధ్యక్షులుగా నిఖిల్ ను నియమిస్తూ ఉపాధ్యక్షులు గా ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గా అశోక్ కార్యదర్శులు గా వినోద్, హుస్సేన్ బాషా ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ లో విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలు పై, మన ఎపి స్టూడెంట్స్ జె ఎ సి అధ్యక్షులు నిఖిల్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ వాటిని పరిష్కరించాలని ,మన జెఎసి ఆశయాలు కు అనుగుణంగా పనిచేస్తూ జె ఎ సి లో, యూనివర్సిటీ లోని విద్యార్థులు అందరూ కుడా సభ్యత్వం తీసుకొనే కార్యక్రమాలు చేపట్టాలని శ్రీధర్ పిలుపు నిచ్చారు.

## పోస్టాఫీసులతో ఆర్థిక పరిపుష్టి




**పుత్తూరు రూరల్, జనవరి 28 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం పొదుపుతో ఆర్థికంగా పరిపుష్టిని సాధించడానికి పోస్టాఫీసులు కీలకంగా వ్యవహరించాలని కర్నూలు రీజియన్ పోస్టు మాస్టర్ జనరల్ వెన్నం ఉపేంద్ర అన్నారు. బుధవారం పుత్తూరులో తిరుపతి తపాలా డివిజనల్ సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ తన్వీర్ అధ్యక్షతన వార్షిక ప్రగతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపేంద్ర మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సేవలను తపాలా శాఖ అందిస్తూ అందరి నమ్మకాన్ని చురగొని తనదైన స్థాయిలో సుస్థితర సాధించుకుందని అన్నారు. విడిపోయిన టెలిగ్రాఫ్, టెలిఫోన్ సంస్థలు నేడు కనుమరుగైతే తపాలా శాఖ మాత్రమే గ్రామీణ స్థాయిలో నమ్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థగా మనుగడసాగిస్తోందన్నారు. రాబోవు ఐదేళ్లలో కేంద్రం ఐదు వేల కోట్ల రూపాయలను తపాలా శాఖ బలోపేతానికి సమకూరుస్తోందని అన్నారు. విధుల్లో ప్రతిభను కనబరచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను ఆయన అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా తిరుపతి డివిజన్ వార్షిక ప్రగతిని ఎస్ఎస్‌పీ తన్వీర్ వివరించారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ వసంత, ఏఎస్పీలు ఆర్ముగం, నాగరాజు, పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, రామ్మోహన్, బాలాజీ, మనికంఠ, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## మండపంపల్లిలో వైభవంగా జాతర వేడుకలు

అమ్మవారికి ఎంఎల్ఏ పులివర్తి నాని సారె

చంద్రగిరి, జనవరి 28 ప్రభాతవార్త:



మండపంపల్లి, మల్లయ్యపల్లిలో నడివీధి గంగమ్మ జాతర వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర వేడుకలను పురస్కరించుకుని గంగుడుపల్లి సర్పంచ్ బోడిరెడ్డి ధర్మారెడ్డి తనయుడు ప్రముఖ వ్యాపారవేత్త బోడిరెడ్డి క్రాంతికుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ పులివర్తి నాని మండపంపల్లికి చేరుకుని అమ్మవారికి సారెను సమర్పించారు. అదేవిధంగా మల్లయ్యపల్లిలో ఎంఎల్ఏ జాతర వేడుకలకు నడివీధి గంగమ్మ వారికి సారెను సమర్పించారు. గ్రామానికి చేరుకున్న ఎంఎల్ఏకి బోడిరెడ్డి క్రాంతికుమార్ రెడ్డి, బోడిరెడ్డి రూప్‌సుందర్ రెడ్డి సోదరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ ఎంఎల్ఏ సారెను తీసుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆలయ పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద ఆశీర్వాదాలను అందజేశారు. జాతర వేడుకలను పురస్కరించుకుని మండపంపల్లికి వందలాదిగా విచ్చేసిన అతిధులకు క్రాంతి రెడ్డి సోదరులు రుచికరమైన ఆతిధ్యాన్ని అందించారు. గ్రామంలోని ప్రతికుటుంబం బంధుమిత్రుల రాకతో కళకళలాడింది.

## విఆర్ఓ అసోసియేషన్ మండల అధ్యక్షుడుగా బి.రెడ్డిప్రసాద్

కార్యదర్శిగా డి.రుకేశ్వర్



**చంద్రగిరి, జనవరి 28 ప్రభాతవార్త:** చంద్రగిరి మండల విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా బి.రెడ్డి ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. చంద్రగిరిలో విఆర్ఓ అసోసియేషన్ ఎన్నికలను అందరి ఆమోదంతో ఏకగ్రీవం చేసుకున్నారు. విఆర్ఓ అసోసియేషన్ మండల అధ్యక్షుడుగా బి.రెడ్డిప్రసాద్, కార్యదర్శిగా డి.రుకేశ్వర్, ఉపాధ్యక్షుడుగా ఎస్.ధనంజయ వర్మ, జాయింట్ సెక్రటరీగా ఎం.భానుప్రకాష్, కోశాధికారిగా వై.యజ్ఞశ్రీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివరామసుబ్బయ్య, సహచర విఆర్ఓలు, రెవెన్యూ ఉద్యోగులు విజేతలకు అభినందనలు తెలిపారు.

## చంద్రగిరి మార్కెట్ యార్డు పాలక మండలి బాధ్యతల స్వీకారం



**చంద్రగిరి, జనవరి 28 ప్రభాతవార్త:** చంద్రగిరి మార్కెట్ యార్డు పాలక మండలి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎంఎల్ఏ పులివర్తి నాని ముఖ్య అతిధిగా హాజరై మార్కెట్‌యార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతన్నల అభివృద్ధికై అన్ని విధాలుగా చేయూతనిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మార్కెట్‌యార్డు కమిటీచే ప్రమాణం స్వీకారం చేయించారు. మార్కెట్ యార్డు చైర్మన్‌గా గౌస్‌భాషా బాధ్యతలు చేపట్టాం

## వారసత్వ సంపద పరిరక్షణకు చర్యలు

చంద్రగిరి, జనవరి 28 ప్రభాతవార్త:



వారసత్వ సంపదలను పరిరక్షించడం కొరకు చర్యలు చేపట్టినట్లు ఎంఎల్ఏ పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి కొత్తపేటలోని వీరబ్రహ్మంగారి గుడి వద్ద గల పురాతన కోనేరును పునరుద్ధరించేందుకు ప్రారంభించిన పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలావస్థకు చేరుకున్న కోనేరును శుభ్రపరిచి, మరమత్తులు చేయించనున్నట్లు తెలిపారు. శతాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన కోనేరును పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కూలీలతో కలసి కొంత సమయం కోనేరును శుభ్రం చేశారు.

## పూర్ణాహుతితో ముగిసిన రాజ్యశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు

రామచంద్రాపురం, జనవరి 28 ప్రభాతవార్త:



రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తిపీఠంలో నిర్వహిస్తున్న రాజ్యశ్యామలాదేవి నవరాత్రి బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి. పీఠాధీశ్వరి రమ్యానందభారతి అమ్మవారికి వివిధ రకాల సుగంధపరిమళద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. నూతన వస్త్రాలు, పలురకాల పుష్పాలతో అమ్మవారిని సుందరంగా తీర్చి దిద్దారు. అనంతరం పీఠం ఆవరణలో వెలసియున్న యాగశాలలో వేదమంత్రోచ్చారణల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచండి.

తిరుపతి,జనవరి 28ప్రభాతవార్త:



అన్న కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ముత్యాలరెడ్డి పల్లిలోని అన్న కాంటీన్ ను ఆమె తనిఖీ చేశారు. ఎన్ని టోకెన్లు ఇచ్చారు, ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆహార పదార్థాలను నాణ్యతతో, నిర్ణిత సమయంలో పంపిణీ చేయాలని తెలిపారు. శుభ్రమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు వృధా చేయకుండా తగినంత మాత్రమే తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, తదితరులు ఉన్నారు.

# తిరుపతి డివిజన్

## జేఈవోను మర్యాపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే ఆదిమూలం



**నాగలాపురం, జనవరి 28 ప్రభాతవార్త:** సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం బుధవారం తిరుపతిలోని పరిపాలన భవనంలో నూతన జేఈవో శరత్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నాగలాపురం వేదనారాయణస్వామి గుడి తొందరగా పునరుద్ధరించి కుంభాభిషేకం నిర్వహించాలని ఆయనను కోరారు. సత్యవేడులోని తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన కల్యాణ మండపం నిర్మాణ పనిని కూడా పూర్తి చేయాలని కోరారు. నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి గుడి, అవినాక్షమ్మ గుడిని కూడా సందర్శించి గుడి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## తనిఖీలో భారీ లోడింగ్ గ్రావెల్ టిప్పర్లపై జరిమానా



**సత్యవేడు, జనవరి 28 ప్రభాతవార్త:** సత్యవేడు మండలం మదనంబేడు, పేరడం గ్రామానికి సమీపంలో పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ పలు వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా బుధవారం సత్యవేడు–ఊత్తుకోట మార్గంలో పోతున్న పలు గ్రావెల్ టిప్పర్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో అధిక లోడ్ గ్రావెల్‌తో పోతున్న టిప్పర్ వాహనాలు, చెల్లుబాటు అయ్యే పర్మిట్ లేకుండా, వాహన పన్ను చెల్లించకుండా రహదారులపై నడుపుతున్న పలు టిప్పర్ వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టిప్పర్లకు సంబంధించి రూ.2 లక్షలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. అందులో అధిక లోడ్ మోస్తున్న వాహనాలపై రూ.1 లక్షా 48 వేలు ప్రత్యేకంగా వసూలు చేయడం జరిగిందన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం సీజ్ : ఎస్ఐ

**సత్యవేడు, జనవరి 28 ప్రభాతవార్త:** సత్యవేడు మండలం కేంద్రంలోని పల్లపు వీధిలో ఓ ఇంటిలో రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన సమాచారం అందుకున్న ఎస్ఐ సాయినాథ్‌చౌదరి తన సిబ్బందితో గోడౌన్‌పై దాడి చేసి 1050 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎస్ఐ మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేయడం అమ్మడం చట్టరీత్యా నేరమని, ప్రజలను మభ్యపెడుతూ వారి వద్ద నుంచి రేషన్ బియ్యాన్ని కాజేస్తూ అక్రమ రవాణా చేసుకుంటూ పప్పం గడుపుకునే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**విజయపురం, జనవరి 28 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన విజయపురంలో బుధవారం డీలర్లనూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల డీలర్ల సంఘం అధ్యక్షురాలుగా ఎల్ల సముద్రం డీలరు కవిత, ప్రధాన కార్యదర్శిగా విజయపురం దళిత వాడ డీలరు ఎంజెల్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు తహసీల్దార్ కిరణ్‌ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబుయాదవ్, నాయకులు ఆర్ముగంరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలసిన టీడీపీ నాయకులు



**విజయపురం, జనవరి 28 ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబునాయుడుని మండల టీడీపీ నాయకులు బుధవారం మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో కలిశారు. చిత్తూరు పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనంజయయాదవ్, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు, టీడీపీ సీనియర్ నాయకుడు గజేంద్రనాయుడు తదితరులు కలిశారు.

## టీడీపీ నాయకుడి మృతికి నివాళులు



**విజయపురం, జనవరి 28 ప్రభాతవార్త:** మండలంలోని కేశవపురం ఆది ఆంధ్రవాడలో బుధవారం జెడా కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందన్నారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, టీడీపీ నాయకులు కొండూరు దామోధరం, సుబ్రహ్మణ్యంరాజు, శేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## అన్నమాచార్యలో ఆన్లైన్ రూఫింగ్ ట్రైనీ కార్యక్రమం..



రేణిగుంట జనవరి29 ప్రభాతవార్త రేణిగుంట మండలం కరకంబాడి అన్నమాచార్య ఇంజనీర్ కళాశాల నందు బుధవారం తిరుపతి ఆటోనమస్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఐటియు కన్స్ట్రక్షన్ అకాడమీ (యూకే) సహకారంతో రూఫింగ్ ట్రైనీ ప్రోగ్రాం అనే అంశంపై ఆన్లైన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి యూకే కు చెందిన ప్రముఖుడు జొనార్డ్ ఎయిర్డ్ ముఖ్య అతిథిగా ఆధునిక రూఫింగ్ సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ నిర్మాణ ప్రమాణాలు, పరిశ్రమలో ఉన్న అవకాశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అభిరామ్, కళాశాల జాయింట్ సెక్రెటరీ పూజిత, కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ గంగిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టండి

కేవీబీ పురం, జనవరి 28 ప్రభాతవార్త:



మండలకేంద్రమైన కేవీబీ పురంలో బుధవారం ఉదయం మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు సెక్టార్ సమావేశాన్ని సూపర్‌వైజర్లు రాజేశ్వరి, కల్పలతల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరి, కల్పలతలు మాట్లాడుతూ జరబోయే మహా శివరాత్రి ఉత్సవాల్లో బాల్య వివాహాలు ఎక్కడ జరగకూడదని అంగన్‌వాడీ ప్రాంతంలో అంగన్‌వాడీ ఏరియాలలో, గ్రామాల్లో సైతం గుర్తించి నిఘా ఉంచాలని తెలిపారు. ఏ ప్రాంతాన్నించి వచ్చిన బాల్య వివాహాలు ఆ అంగన్‌వాడీ కార్యకర్త బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పాండూరు మునీశ్వరి, ధర్మరాజులురెడ్డి, మండలంలోని 61 కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తులో ధైర్యంగా ముందుకు సాగాలి

చైర్మన్ డి.వి.ఎస్. చక్రవర్తి రెడ్డి



**తిరుపతి విద్య,జనవరి 28 ప్రభాతవార్త** స్థానిక కచాపి ఆడిటోరియంలో ఎస్‌డిహెచ్ఆర్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో బుధవారం డే ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజ్ చైర్మన్ డి.వి.ఎస్. చక్రవర్తి రెడ్డి , మాజీ ఫార్మర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ డి.వి.ఎస్. చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, క్రమశిక్షణ, నైతిక విలువలతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మంచి విలువలతో కూడిన జీవన విధానమే నిజమైన విజయం అని పేర్కొంటూ,లక్ష్యసాధన దిశగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్2లో మెరిసిన జిల్లా వాసులు



**తిరుపతి విద్య,జనవరి 28 ప్రభాత వార్త** గత ప్రభుత్వ హయాంలో 2023లో ఏపీపీఎస్సీ నిర్వహించిన గూప్2 పరీక్షల తుది ఫలితాలు మంగళవారం అర్ధరాత్రి విడుదల చేశారు. ఇందులో తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం కలత్తూరు గ్రామానికి చెందిన కే గుణశేఖర్ గ్రూప్2లో ప్రతిభ చూపి సచివాలయ హెచ్ఐడీగా ఎంపికయ్యారు. అలాగే ఎస్వీయూ జాగ్రఫీ విభాగం పరిశోధక విద్యార్థి సుమంత్ కుమార్ గ్రూప్2లో విజయం సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వీరు గ్రూప్2లో విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామప్రజలు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వరదయ్యపాల్యెం మండల వాసి

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా నియమకం

వరదయ్యపాలెం, జనవరి 28, ప్రభాతవార్త

గ్రూప్2 పరీక్ష ఫలితాలు ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో వరదయ్య పాలెం మండలం సిఎల్ఎన్ పల్లి గ్రామానికి చెందిన వెంపళ్ల రామయ్య కుమారుడు వెంపళ్ల మోహన్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా అమరావతి సచివాలయంలో నియామకం పొందడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**CHANGE OF NAME**

● I,HASTHI AMRUTHAVALLI (Old Name) R/at D.NO.4-48,Chenchuraju Kandriga, Ramapuram, Pichatur (M), TIRUPATI DIST.AP. Have Changed my Name to HASTHI AMRUTHA W/o HASTHI JAYARAMARAJU. Henceforth I shall be known as HASTHI AMRUTHA (New Name)

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



నాయుడుపేట, జనవరి 28 ప్రభాతవార్త: నాయుడుపేటలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నాయుడుపేట టౌన్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో లక్ష్మినారాయణ దాతృత్వంతో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ఏజి ఎలెక్ట్ జయరాజ్ గోపాల్, రోటరీ క్లబ్ సిఎస్ఆర్ ప్రెసిడెంట్ రామచంద్రరెడ్డి, మరియు రోటరీ క్లబ్ సభ్యులు చేతుల మీదుగా 100 మంది బాల బాలికలకు క్రీడా పరికరాలైన క్రికెట్ కిట్స్, క్లిప్పింగ్ కిట్స్, బాల్ బ్యాట్మెంటన్ కిట్లు, రింగ్ బాల్స్, మొదలైన ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వలన వచ్చే ప్రయోజనాల గురించి విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ బి.సుబ్రహ్మణ్యం, ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ జయరాజు గోపాల్, రోటరీ క్లబ్ సిఎస్ఆర్ ప్రెసిడెంట్ ఎం.రామచంద్రరెడ్డి, రోటేరియన్స్ చంద్రశేఖర్, ఏ ప్రమీల దేవి, కుసుమ కుమారి, సిహెచ్ శశిధర్, శ్రీనివాసులు, పిడి ఉదయ్ శంకర్, పి.హరిబాబు, మునిమోహన, చంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో దుకాణాల నిర్వహణకు వేలంపాటలు



సూళ్లూరుపేట, జనవరి 28 ప్రభాతవార్త: శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో ఉన్న దుకాణాలను ఒక ఏడాది పాటు నిర్వహించేందుకు పది లైసెన్సుల హక్కులకు గాను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం దేవస్థానం ప్రాంగణంలో వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలంపాటల్లో భాగంగా పూల అంగడి, పెళ్లిళ్లకు డెకరేషన్ చేసుకునే హక్కుకుగాను 8లక్షల15 వేల రూపాయలు, లామినేషన్ ఫొటోలు విక్రయించేందుకు రెండు లక్షల 26 వేల రూపాయలకు వేలంపాటలు పాడి హక్కులను దక్కించుకున్నారు. మిగిలిన 8 దుకాణాలకు సంబంధించిన వేలంపాటలు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధీర్‌కుమార్, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

నాయుడుపేట, జనవరి 28 ప్రభాతవార్త: ఈ నెల 29వ తేది గురువారం నాయుడుపేట డివిజన్ పరిధిలోని నాయుడుపేట, కోట, పెళ్లకూరు, చిట్టమూరు, వాకాడు మండలాల పరిధిలోని 68 రైతు సేవా కేంద్రంలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రైతులు విచ్చేసి సద్వినియోగం చేసుకొని సకాలంలో మీ పంటలను మీరే కాపాడుకోవాలని డాక్టర్ యం.నాగార్జున సాగర్ తెలియజేశారు. రైతులు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులును కలుసుకొని సరిపడా బియ్యపు నూకలు. నూనె తెచ్చుకుంటే బ్రోమో డయాలిన్ విషపు రసాయనంను ఉచితంగా అందించి విషపు ఎరను తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

## అదనపు బాధ్యతలు చేపట్టిన సీఐ సంగమేశ్వర్



నాయుడుపేట, జనవరి 28 ప్రభాతవార్త: రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ సంగమేశ్వర రావుకు నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐగా అదనపు బాధ్యతలు చేపట్టాలని అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం అర్బన్ సీఐగా సంగమేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ సంగమేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అరికట్టేందుకు తగు చర్యలు చేపడుతామన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన దువ్వూరు



దొరవారిసత్రం, జనవరి 28 ప్రభాతవార్త: తెలుగు జాతీయ వార్త దినపత్రిక క్యాలెండర్‌ను సూళ్లూరు పేట చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దువ్వూరు బాలచంద్రరెడ్డి మాట్లాడుతూ వార్త జాతీయ దినపత్రిక పార్టీలకు అతీతంగా నిజాలను నిర్భయంగా రాసే పత్రిక విలువలతో కూడిన పత్రికని ఈ పత్రిక ఏ పార్టీకి సంబంధం లేదని ప్రారంభం నుండి నేటి వరకు ఉన్నత విలువలు కలిగిన పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి రమేష్, సర్పంచులు కామరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గోపిరెడ్డి, మధురెడ్డి, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్ నాయుడు, బట్ట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణ అడ్డుకున్న అటవీశాఖ అధికారులు



బాలాయపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: మండలంలోని పిగిలాం గ్రామం వద్ద 10 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించగా అటవీశాఖ రేంజ్ అధికారి బుచ్చిబాబు, సిబ్బంది వెళ్లి అడ్డుకున్నారు. అటవీశాఖ భూమిలో నిమ్మ చెట్లు పైపులైన్లు వేసి ఉండగా అధికారులు వెళ్లి తొలగించారు. అటవీ భూమిని ఆక్రమించిన వెంకటేశ్వర్లు అనే రైతును అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రైతు వెంకటేశ్వర్లు అటవీ శాఖ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది. ఫారెస్ట్ భూమిని అనేకమంది ఆక్రమించే సాగు చేస్తుంటే వాడు జోలికి వెళ్లకుండా తన పొలంనే ఎందుకు టార్గెట్ చేశారని అటవీ శాఖ అధికారులను నిలదీశాడు. సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి వెంకట శ్రీకాంత్ ఆదేశాల మేరకు అటవీ భూమిలో వేసి ఉన్న నిమ్మ చెట్లను, పైపులైన్లను తొలగించారు. అటవీ భూముల ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని, డిఆర్ఓ సుహాసిని హెచ్చరించారు. ఆక్రమించే వారిపై కేసులు కూడా పెడతామని తెలిపారు. డిఆర్ఓలు వీరప్రసాద్, ప్రతాపరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



వెంకటగిరి, జనవరి 28, ప్రభాతవార్త మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అందుకు అవసరమయ్యే ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం లేకుండా కేంద్ర ప్రభుత్వం భరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. మండలంలోని కలపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి కరువు పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి గ్రామీణ లకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో లాగానే యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి కచేపల్లి అంకయ్య పార్టీ నాయకులు ముని కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్‌కు జిల్లా ఎస్పీ చేయూత



వెంకటగిరి, జనవరి 28 ప్రభాతవార్త: అంధ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్న రాష్ట్ర బ్లైండ్స్ స్పోర్ట్స్ అసోసియేషన్‌కు బుధవారం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు నగదు ప్రోత్సాహకం అందజేశారు. అంధ క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడమే లక్ష్యంగా, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గోల్‌బాల్ వంటి క్రీడల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్న రాష్ట్ర బ్లైండ్స్ స్పోర్ట్స్ అసోసియేషన్‌కు నగదు సహాయం అందజేసినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి పెంచల నర్సయ్య తెలిపారు. అంధ క్రీడాకారులు వివిధ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో సాధించిన పతకాలు, విజయాలను సంఘ అధ్యక్షుడు పెంచల నర్సయ్య ఎస్పీకి వివరించడంతో వెంటనే స్పందించి ఆయన అంధ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం ద్వారా శిక్షణ, పరికరాలు, పోటీ ప్రయాణ వ్యయాలకు ఉపయోగాలకోసం ఖర్చుచేయడం జరుగుతుందని అసోసియేషన్ పెంచల నరసయ్య పేర్కొన్నారు.

## 4 సార్లు ముఖ్యమంత్రివి... ఇప్పటి వరకూ నగరికి ఏం చేశారు ?

-సిఎంకు ఆర్.కె.రోజా సూటి ప్రశ్న



పుత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త : ఇప్పటికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు నగరి నియోజకవర్గానికి ప్రయోజనం కలిగించే పనులేం చేశారని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా సూటిగా ప్రశ్నించారు. దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో నగరి నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి జరిగిందన్నారు. జగనన్న పాలనలో ఆ అభివృద్ధి కొనసాగిందన్నారు. చంద్రబాబు నగరిని ఉద్దరించింది ఏమీ లేదని తెలిపారు. నగరి మునిసిపాలిటీలోని ఎజిఎస్ కల్యాణమండపంలో బుధవారం వైసిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన రోజా మాట్లాడుతూ నగరిలో ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సభను గమనిస్తే... కూటమి ప్రభుత్వం ప్రజల ఓట్లతో అధికారంలోకి రాలేదని, కేవలం ఇవిఎంల సహాయంతో వచ్చిందని అర్థమవుతోందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ విదేశీ సంపాదనపై దృష్టి పెట్టారని ఆరోపించారు. ప్రతి నెల మరమగ్గాలకు 500, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించి రెండేళ్లయిందని, అధికారికంగా జిఒ ఇచ్చి నెలలు గడిచినా ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. చెరుకు రైతులు ఎక్కువగా వున్న నగరి నియోజకవర్గంలో వున్న షుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం రైతుల జీవితాలతో చెలగాట మాడడమేనన్నారు. బాబు వస్తే జాబు వస్తుందనేది ఒక అబద్ధపు ప్రచారమని, ఇప్పటి వరకూ నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అయ్యాయన్నారు. 40 వేల మంది మామిడి రైతులకు సంబంధించిన రూ. 380 కోట్ల బకాయిలు చెల్లించలేదన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు విఫలమయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అరాచకాలు పెరిగిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డప్ప, నియోజకవర్గ పరిశీలకుడు రాహుల్ రెడ్డితో పాటు నగరి నియోజకవర్గంలోని వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన సిల్వర్ జూబ్లీ వేడుకలు



నారాయణవనం, జనవరి 28 ప్రభాతవార్త :మండలంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి సిల్వర్ జూబ్లీ వేడుకలు ప్రారంభమైనాయి. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కొండూరు అశోకరాజు 12 రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలకు సంబంధించి మొదటిరోజు సరస్వతి హోమం, గణపతి పూజ, సుదర్శన హోమంను వేద పండితుల చేత ప్రారంభించారు. రెండవ రోజు వ్యర్థ వస్తువులచే తయారు చేసిన శిల్పాలు, మోడల్స్ రోబో, హెలికాప్టర్ వంటి 65 రకాల మోడల్స్‌ను ఆవిష్కరించి ఎగ్జిబిషన్ ద్వారా చూపించడం జరుగుతుందన్నారు. మూడవ రోజు వివిధ డిపార్ట్‌మెంట్స్ వర్క్‌షాప్స్, సెమినార్స్ నిర్వహిస్తారన్నారు. 4వ రోజు ప్రాజెక్ట్స్ ఎక్స్‌ఫో ద్వారా అదునూతన సాంకేతిక విలువలతో కూడిన ప్రాజెక్ట్స్‌ను షోకేస్ చేస్తారనన్నారు. 5వ రోజు హ్యాకతాన్ 24 గంటల పాటు వివిధ సమస్యలకు పరిష్కారం కనుకొనటానికి 1750 మంది ఎక్స్‌పర్ట్స్, ఐదు రాష్ట్రాల నుండి విచ్చేస్తారన్నారు. 6వ రోజు డిపార్ట్‌మెంట్ అసోషియేషన్ గెలుపొందిన వారికి సర్టిఫికేట్లు, షీల్డుల బహుకరించడం జరుగుతుందన్నారు. 7వ రోజు సిద్దార్థ క్వెస్ట్ 2К26 నిర్వహి చడంతో పాటు ఫైనలియార్ విద్యార్థులకు వీడ్కోల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 8వ రోజు ట్రెడిషనల్ డే(సాంప్రదాయ వస్త్రదారణతో పాటు భారతీయ సాంప్రదాయానికి కనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 9వ రోజు ఫేరెంట్స్ డే జరుపుతామని, పేరెంట్స్‌కు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. 10వ రోజు స్పోర్ట్స్ డే నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖ కథానాయకి మీనాక్షి చౌదరి ద్వారా బహుతులు అందించడం జరుగుతుందన్నారు. 11వ రోజు అలుమిని డే నిర్వహించి కళాశాలలో చదువుకొన్న పాత విద్యార్థుల కలయిక, వారి అనుభవాన్ని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు సెమినార్ నిర్వహించడం, దీనికి ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ ద్వారా బహుమతులను అందిస్తామన్నారు. 12వ రోజు మెయిన్ సెలబ్రేషన్స్‌కు అతిథిగా ప్రముఖ కథానాయిక శ్రీలీల మరియు సంగీత దర్శకుడు తమన్ మ్యూజికల్ వుంటుందన్నారు. అనంతరం జుబిలేషన్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ ఇందిరావేణి, వారి కుమార్తె చాందిని, ప్రిన్సిపాల్స్ మధు, జనార్ధనరాజు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్య గొంతు కోసిన భర్త

పుంగనూరు రూరల్ జనవరి 28 ప్రభాతవార్త: మండలంలోని మంగళం గ్రామంలో బుధవారం భర్త భార్య గొంతు కోసిన ఘటన చోటు చేసుకుంది . వివరాలిలా ఉన్నాయి. మంగళం గ్రామానికి చెందిన అశోక్‌కు మోనికతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉంది. ఇటీవల భార్యపై అనుమానం పెంచుకున్న అశోక్ బుధవారం మద్యం సేవించి ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో మచ్చి కత్తితో మోనిక గొంతుపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన మోనిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికులు వెంటనే ఆమెను స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. కేకలు వేయడంతో భర్త అశోక్ అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అధిక ఫీజులు దోపిడీపై సమావేశం



తిరుపతి కలెక్టరేట్, జనవరి 28 ప్రభాతవార్త : సమతా సైనిక్ సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలో అధిక ఫీజులు దోపిడిపై అంబేద్కర్ భవన్లో రౌండ్ టేబుల్ బుధవారం సమావేశం జరిగింది. సమతా సైనిక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండికోట సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఉన్న ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలలో ప్రభుత్వ కన్వీనర్ సీటు వచ్చిన ప్రతి సంవత్సరం లక్ష 20000 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. కొన్ని కాలేజీలకు అసలు ప్రభుత్వ గుర్తింపు లేదని, ఒకే బిల్డింగులో 15 కాలేజీలు ఉన్నాయని వేరే వేరే పేర్లతో ఆ కాలేజీలను ఒక్కరే నడుపుతున్నారన్నారు. నాగార్జున మాట్లాడుతూ ఈ జిల్లాలో అనేక నర్సింగ్ కాలేజీలు ఒకచోట పర్మిషన్ తీసుకొని మరోచోట కార్యాలయం నడుపుతున్నారు ఎటువంటి బిల్డింగులు బిల్డింగ్ పర్మిషన్లు లేకపోయినా నర్సింగ్ కార్యాలయం అనుమతులు తెచ్చుకొని ఒక కాలేజ్ అనుమతి తీసుకొని మరో రెండు మూడు కాలేజీలు నడుపుతున్నారన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్ను విడుదల, ఫిబ్రవరి 6న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని ముట్టడి, ఫిబ్రవరి 7న డిఎంఈ కార్యాలయం ముట్టడి, ఫిబ్రవరి 18న అంబేద్కర్ భవన్లో తాను ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ యుగంధర్ ప్రేమ్ కుమార్ లోకేష్ శివ బాలాజీ నారాయణ గౌడ్ ఇతర విద్యార్థి సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్

తిరుపతి విద్య, జనవరి 28 ప్రభాతవార్త: తిరుపతి ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 202526 బుధవారం కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్వీయూ రీజియన్ ఆర్జేడి నిమ్మల కుమార్ ప్రియ, ఏయూ రీజియన్ ఆర్జేడి రామచంద్రరావు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ మీరు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు అత్యంత కీలకమని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. తొలిరోజు క్రీడలలో భాగంగా బాల్ బ్యాడ్మింటన్, కబడీ, లాంగ్, హైజంప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం ఛైర్మన్ వరప్రసాద్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కమల బాషా, నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ద్వారకనాథ్రెడ్డి, పీడీ రాజీవ్, రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 1500మంది క్రీడాకారులు, 15 మంది కేంద్రకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుప్పంలో దివ్యాంగులకు సిఎం శుభవార్త

కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో దివ్యాంగులకు శుభవార్త అందించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో దివ్యాంగుల పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంజూరు చేశారు. ఈమేరకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి కరుణ వాకాటి ఉత్తర్వులు జారీ చేశారు. గుడుపల్లె మండలానికి 157, కుప్పం మండలానికి 281, కుప్పం మున్సిపాలిటీకి 159,రామకుప్పం మండలానికి 219,శాంతిపురంమండలంలో 229మందికి దివ్యాంగుల పెన్షన్లను మంజూరు చేశారు. వీరికి ప్రతినెలా 62.76లక్షల మేర పెన్షన్ల రూపంలో చెల్లించనున్నారు.

## గుడిమల్లం ఆలయంలో ఆశితోష్



ఏర్పేడు,జనవరి 28 ప్రభాతవార్త: గుడిమల్లం ఆలయంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని ఆలయంలో బుధవారం జాతీయ రాజకీయ పరిశీలన ప్రతినిధి ఆశితోష్ కుటుంబసభ్యులతో పాటు ఇఇ మధుసూధన్(నెల్లూరు) ఎన్ఆర్ఇడిఏ సత్యనారాయణరెడ్డిలు స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ ప్రాకారం వద్ద చైర్మెన్ బత్తల గిరినాయుడు వారి సహచరులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## గిరిజన కుటుంబానికి అండగా యువతరం ఫౌండేషన్

బాలయపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: మండలంఅంబలపూడి గిరిజన కాలనీకి చెందిన మేకల బుజ్జమ్మ కుటుంబానికి అండగా నిలబడి యువతరం ఫౌండేషన్ చైర్మన్ చంద్రగిరి శ్రీనివాసులు భరోసా కల్పించారు. సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు తమ నివాసం ఉంటున్న పూరిల్లు దగ్ధమై కుటుంబ సభ్యులు కట్టు బట్టలతో నేరాశ్రయులుగా మిగిలిపోయారు. ఈ మేరకు సమాచారం అందుకున్న యువతరం ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వెంటనే ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కుటుంబానికి దుస్తులు, దుప్పట్లు, నిత్యసర సరుకులు, కూరగాయలు, బియ్యం బస్తాతో పాటు కొంత నగదు సహాయంను అందించారు.

## ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం : చైర్మన్



వాకాడు, జనవరి 28 ప్రభాతవార్త: మండలం పంట్రగం గ్రామంలోని వెలసి ఉన్న కామాక్షి సమేత శ్రీ పాండురంగ స్వామి ఆలయం లోని ఫిబ్రవరి 15వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి అన్నారు. వాకాడు మండలం తీర ప్రాంతంలో చరిత్ర కలిగిన పంట్రగం గ్రామంలోని వెలసి వున్న కామాక్షి సమేత శ్రీ పాండురంగ స్వామి ఆలయం ఉత్సవాలను ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ ఆధ్వర్యంలో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు కలిసి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ కలిసి మాట్లాడుతూ మహాశివరాత్రి జరిగే ఉత్సవాలను ఆటంకం లేకుండా భక్తులకు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



వాకాడు, జనవరి 28 ప్రభాతవార్త: మండలం మూలపడవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సాయి ప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంఈఓలు ఆనంద్, నసీం అలి కలిసి విద్యసామాగ్రిని అందజేశారు. తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పిల్లలు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నూతన జెఈఓ తొలిరోజే శ్రవణంలో అధ్యయనం



తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి నూతన జెఈఓ (విద్య,వైద్యం)గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎ.శరత్ తొలిపర్యటనగా శ్రవణం శిక్షణ సంస్థను బుధవారం ఉదయం పరిశీలించారు. ఇక్కడ పిల్లలను పలకరించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఇక్కడే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై సౌకర్యాలు, సదుపాయాలు, బోధన అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పిల్లలకు శిక్షణ చాలా బావుందని తల్లిదండ్రులు సంతృప్తి చెందారు.

## అధికారుల నిరక్ష్యం... విద్యార్థులకు శాపం..!



తిరుపతి విద్య,జనవరి 28 ప్రభాతవార్త: ఎస్వీయూ ఈ బ్లాక్ వసతి గృహంలో గత రెండు రోజులుగా నీళ్లు రాకపోవడంతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ వర్సిటీ ఇంచార్జి చిన్న ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిరక్ష్యం విద్యార్థులకు శాపంగా మారిందని, పలు మార్లు హాస్టల్ అధికారులకు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కళాశాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని, పక్క హాస్టలకు వెళ్లడమో లేదా హాస్టల్ ట్యాంక్ లో అడుగున మిగిలి ఉన్న కలుషిత నీటితో స్నానాలు అచరించాల్సిన దుర్భర పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. అధికారులు చొరవ తీసుకొని ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ బ్లాక్ విద్యార్థులందరితో కలసి వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## టిడిపిలో చేరిన 200 కుటుంబాలు



పెనగలూరు, జనవరి 28 ప్రభాతవార్త రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఈటిమాపురం పంచాయతీ పరిధిలోని నాయుడు వారి పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వైసిపి నాయకుడు కోమటిరెడ్డి యానాదిరెడ్డి బుధవారం సాయంత్రం నకుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు ఇదే ప్రాంగణంలో మరో 200 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నట్లు యానాదిరెడ్డి తెలిపారు. ఈటమ్మాపురం రాచపాలెం నుండి 68 కుటుంబాలు చేరగా నాయుడువారిపల్లిలోని ఎస్సీ ఎస్టి బీసీ ఓసిలు కలిపి మరో 130 కుటుంబాలు చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూపానంద్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం టిడిపి అభివృద్ధి పనులను ఆకర్షిస్తూ ఆస్వాదిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్నాయకులు లేబాక శ్రీనివాసరెడ్డి, బిఎల్ నరసింహారెడ్డి, కొత్త బాలకృష్ణ,దాసరి దామోదర్ నాయుడు, సుదర్శన చౌదరి, మారం రెడ్డి శివయ్య, వెంకటరామరాజు, గుత్తి నరసింహ, కేఎన్ఆర్, అమిరుల్ల, ఎం శ్రీనివాసులు, డిష్ కరీముల్లా,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి,కోదూరు వెంకటయ్య, చాపల మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకో!

శ్రీకాళహస్తి జనవరి 28 ప్రభాతవార్త: యథా జగన్ తథా పేర్నిఖి అన్నట్లు ఎదుటివారి పట్ల అనైతిక చర్యలకు పాల్పడుతూ, సభ్యతా సంస్కారం లేకుండా చంద్రబాబు నాయుడు తో పాటు ఇతర ఎన్డీయే కూటమి నాయకులపై బజారు మాటలతో నోరు పారేసుకుంటున్న వైసిపికి చెందిన మాజీ మంత్రి పేర్ని నానిని నోరు అదుపులో పెట్టుకోమని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.ఉమేష్ రావు, రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమంఅభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి, గంగనపల్లి రమేష్, సులేమాన్, గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని సన్మానించిన మురళి



తొట్టంబేడు జనవరి 28 ప్రభాతవార్త: మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ కి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఘనంగా సన్మానించి అనంతరం సీట్లు పంపిణీ చేశారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దింది చంద్రబాబు



శ్రీకాళహస్తి, జనవరి 28 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య అన్నారు. 2019 నుంచి 2024 దాకా గత అధికారంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూర్చున్న చోటే కూర్చుని బటన్ నొక్కుతూ లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని చీకటి అంధకారంలో నెట్టేసి ప్రజలను ఇబ్బంది పెట్టి అప్పులు ఆంధ్రగా మార్చింది వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇది తెలుసుకోవాలి రోజమ్మ అని అన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి సర్వనాశనం చేసిందే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య ధ్వజమెత్తారు.

## ఒలంపియాడ్ ఫలితాలలో విద్యార్థులకు అవార్డు

శ్రీకాళహస్తి జనవరి 28 ప్రభాతవార్త: పట్టణంలోని జయరాం రావు వీధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇటీవల జరిగిన క్యాట్ ఒలంపియాడ్ లెవెల్2 పరీక్షలు నిర్వహించారు ఇందులో భాగంగా లెవెల్ వన్ కు ఎంపికైన వారు పరీక్షలు రాయగా అందులో 9 మందికి క్యాష్ అవార్డు,50 మందికి మెడల్ ప్లస్ సర్టిఫికెట్ రావడం ఎంతో హర్షనీయం అని పాఠశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. విద్యార్థులకు ఏ జిఎం సురేష్ చేతులమీదుగా క్యాష్ అవార్డ్ చెక్కులు అందజేశారు. ప్రిన్సిపల్ సుకన్య, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, అకాడమిక్ డీన్ రమేష్, సి బ్యాచ్ ఇన్చార్జి గిరిజ ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

**పాస్‌పోర్టు దారిపోయినది**

గొబ్బి శివప్రసాద్, తండ్రి గొబ్బి నాగరాజ, డి.నెం.11-45ఎ, శంకరాపురం గ్రామం, ఓబులవారిపల్లె (మం), వైఎస్ఆర్ కడప జిల్లా, ఆం.ప్ర-516 108 అను నేను తెలియజేయడం ఏమనగా 12-01-2026 తేదీన శంకరాపురం నుండి రైల్వే కోడూరు బస్టాండుకు మోటార్ బైక్‌పై ప్రయాణిస్తున్న సందర్భంలో నా ఇండియన్ పాస్‌పోర్టు నెం.ఆర్1860017 దారి పోయింది. ఎవరికైనా దొరికినచో ఈ నెంబరుకు 9391773475 తెలియజేయగలరు.